నవభూమి
హైదరాబాద్
11 జూన్ ,2025 బుధవారం|పేజీలు:9
www.epaper.navabhoomi.in



# డాక్టర్ కాబోయి.. యాక్టరయ్యా...

- నేను డాక్టర్ కావాలనేది ఎన్టీఆర్ కోరిక
- నటుడు నందమూరి బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రిలో క్యాన్సర్ రోగులతో కలిసి జన్మదిన వేడుకలు
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి బాధ్యతలు చేపట్టడం ద్వారా తండ్రి కోరికతో పాటు తల్లి ఆశయాన్ని నెరవేర్చే అవకాశం

**బంజారాహిల్స్-నవభూమి:** నగరంలోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్, నటుడు నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినోత్సవ వేడుకలను మంగళవారం క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులతో కలిసి జరుపుకున్నారు. వారితో కలిసి కేక్ కట్ చేయడంతో పాటు వారికి బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో డాక్టర్ కావాలని తన తండ్రి ఎన్టీఆర్ కోరుకున్నా సాధ్యం కాలేదని, అయితే బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి బాధ్యతలు చేపట్టడం ద్వారా తండ్రి కోరికతో పాటు తల్లి ఆశయాన్ని నెరవేర్చే అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ట్రస్ట్ బోర్డు సభ్యుడు జేఎస్ఆర్ ప్రసాద్, సీఈవో డా.కృష్ణయ్య, మెడికల్ సూపరింటెండెంట్ డా.ఫణి కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తన జన్మదినం సందర్భంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన సేవా కార్యక్రమాల పట్ల ప్రముఖ సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభిమానులు చూపిన ప్రేమ, అభిమానం, ఆశీస్సులు తన జీవితానికి మరింత అర్థాన్ని ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

తన పుట్టినరోజును పురస్కరించుకుని గ్రామ గ్రామాన, మండల కేంద్రాల్లో అన్నదానాలు, రక్తదాన శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. "ఈరోజు నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. మీరు చూపిన ప్రేమ, అభిమానం, ఆశీస్సులు నా జీవితాని కి మరింత అర్థం ఇచ్చాయి," అని బాలకృష్ణ పేర్కొన్నారు.ముఖ్యంగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్‌లో తన అభిమానులు స్వయంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బాలకృష్ణ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# జూబ్లీ హిల్స్ బరిలో అజహర్

2

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి మృతితో అజార్‌కు ఉప ఎన్నికలో ఛాన్స్?
- టీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కుమారుడు అసదుద్దీన్
- కొడుకు నియామకంపై అజారుద్దీన్ హర్షం, ఎక్స్‌లో భావోద్వేగ పోస్ట్
- టీపీసీసీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శుల నియామకం
- టెన్నిస్ స్టార్ సానియా మీర్జా సోదరి అనమ్ మీర్జా భర్త అసదుద్దీన్

హైదరాబాద్-నవభూమిబ్యూరో

భారత క్రికెట్ మాజీ కెప్టెన్, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అజారుద్దీన్ కుమారుడు మహమ్మద్ అసదుద్దీన్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో కీలక పదవి లభించింది. ఆయనను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం సోమవారం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం పట్ల అజారుద్దీన్ హర్షం వ్యక్తం చేస్తూ, తన కుమారుడికి శుభాకాంక్షలు తెలిపారు.

మంగళవారం అజారుద్దీన్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "నా కుమారుడు, మహమ్మద్ అసదుద్దీన్, తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ప్రజా జీవితంలోకి అధికారికంగా అడుగుపెట్టడం నాకు ఎంతో గర్వంగా, భావోద్వేగంగా ఉంది" అని పేర్కొన్నారు. "ప్రజల పట్ల అతనికున్న నిబద్ధత, సేవా దృక్పథం, నిజాయతీలను నేను దగ్గరగా చూశాను. అతను వినమ్రంగా, ఏకాగ్రతతో, నిజమైన విలువలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను స్వీకరిస్తున్న అతనికి నా శుభాకాంక్షలు" అని అజారుద్దీన్ తన పోస్టులో రాశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో తెలంగాణ కాంగ్రెస్ కమిటీకి 27 మంది ఉపాధ్యక్షులను, 69 మంది ప్రధాన కార్యదర్శులను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అజారుద్దీన్ మొదటి భార్య కుమారుడైన అసదుద్దీన్ ఒక దేశవాళీ క్రికెటర్. టెన్నిస్ స్టార్ సానియా మీర్జా సోదరి అనమ్ మీర్జాను ఆయన వివాహం చేసుకున్నారు.



అజారుద్దీన్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో అజారుద్దీన్‌పై 16,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, జూన్ 8న గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ స్థానానికి జరగబోయే ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అజారుద్దీన్‌ను మరోసారి బరిలోకి దించే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అజారుద్దీన్ 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరి, ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2014లో రాజస్థాన్‌లోని టోంక్-సవాయ్ మాధోపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2018లో ఆయన తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు.

# మోగనున్న బడిగంట

హైదరాబాద్-నవభూమిబ్యూరో

వేసవి సెలవులు ముగిశాయి. రేప టి నుంచి పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ఇక ఎప్పటిలాగానే బడి గంటలు మోగనున్నాయి. సెలవుల్లో హాయి గా, ఆనందంగా గడిపిన చిన్నారులు ఇక భుజాన బ్యాగులు వేసుకుని బడికి వెళ్లే సమయం ఆసన్నమైంది. ఇప్పటికే పిల్లలు, తల్లిదండ్రులు ఈ విద్యా ఏడాదికి సంబంధించిన స్టేషనరీ, బ్యాగులు, టిఫిన్ బాక్సులు తదితర సామగ్రి కొనుగోళ్లతో నగరంలోని స్టాల్స్ కిటకిటలాడుతున్నాయి. మరోవైపు సర్కార్ బడులు విద్యార్థులను ఘనంగా ఆహ్వానించేలా తరగతి గదులను డెకరేషన్ చేయించడానికి సన్నాహాలు చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల రవాణా శాఖ పరిధిలో 12,842 విద్యాసంస్థల బస్సులు ఉన్నాయి. కాగా, కొన్ని ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇప్పటికే ప్రారంభం కాగా, అధిక శాతం స్కూళ్లు గురువారం ప్రారంభం కానున్నాయి.



# ఎంపీ వద్దిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్ నాయుడు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 10:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వసుంధరా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్ తో పాటు రమేష్ నాయుడు ఎంపీ రవిచంద్రను హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# మల్కాజిగిరి,గౌతమ్ నగర్ డివిజన్‌లలో బోరెవెల్ పాయింట్ల పరిశీలన



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్, మల్కాజిగిరి డివిజన్లలో కొత్తగా వెయనున్న పవర్ పాయింట్ లను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఎంపీ నిధుల నుంచి 8 చోట్ల పవర్ బోర్లు వేసేందుకు అవసరమున్న చోట ప్రజలను అడిగి పవర్ బోర్ పాయింట్లను నిర్ధారించారు.ఓల్డ్ మల్కాజిగిరి,భగత్ సింగ్ నగర్, హరిజన బస్తి, యాదవ్ నగర్, భవాని నగర్, ఐ. ఎన్ నగర్, మల్లికార్జున్ నగర్ తదితర ప్రాంతాలలో పవర్ బోర్ లు వేయనున్నారు ఈ కార్యక్రమం లో ఏ.ఈ నవీన్, రమేష్,వేణు యాదవ్, సునీల్ యాదవ్,ప్రేమ్, సాయి, వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.

# వెంకటాపురం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## మెమోరాండం సమర్పించిన వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్

**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి, జూన్ 20 :** వెంకటాపురం డివిజన్ లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి అల్వాల్ సర్కిల్ కు సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు అందజేసారు. మంగళవారం కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం స్మశాన వాటికలను అభివృద్ధి పరచి మౌలిక వసతులు కల్పించాలని, అదేవిధంగా మొహరం పండుగ ఏర్పాట్లకు మౌలిక సదుపాయాలు కలిపించాలని కోరుతూ మెమోరండం సమర్పించారు . కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ , బిఆర్ఎస్ నాయకులు, బోరా కమ్యూనిటీ ముస్లిం లు పాల్గొన్నారు.



## పదో తరగతి ప్రతిభావంతులకు

# నగదు పురస్కారాల పంపిణీ

- ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయం
- ప్రతిభకు పట్టాభిషేకం చేయడం నా పూర్వజన్మ సుకృతం















**పటాన్ చెరు – నవభూమి ప్రతినిధి** విద్యార్థి జీవితంలో లక్ష్యం అనేది అత్యంత కీలకమని.. ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని..చదువు అనే ఆయుధం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో.. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై.. పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి.. కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు.తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని.. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని.. లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు.లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడంతోపాటు.. నిరాశ నిస్పృహాలు సైతం ఎదురయ్యాయని తెలిపారు.ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని.. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదువుతూ.. బలమైన పునాది ఏర్పరచుకోవాలని కోరారు.విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది అత్యంత కీలకమని.. దీని ఫలితాల ఆధారంగానే మనం ఏం సాధించాలనుకున్నామో స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థి లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు మెంటర్ పాత్ర పోషించాలని.. తల్లిదండ్రులు ప్రతి అడుగులో తోడుగా నిలవాలని కోరారు.పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి.. విద్యార్థుల సంక్షేమానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ప్రధానంగా పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులతో పాటు, పరీక్ష సామాగ్రి అందించడంతోపాటు ఫలితాలు వెలువడిన అనంతరం నగదు పురస్కారాలు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని.. దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు. పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో.. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ. విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు కలెక్టర్లుగా, ఐపీఎస్ అధికారులుగా ఉద్యోగాలు సంపాదించి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు. నేటి తరం యువత పెడదారి పట్టకుండా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్.. వివిధ అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపు ప్రముఖుడు వనమాలకు ఆశీస్సులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 10:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు ప్రముఖుడు వనమాల ప్రవీణ్ కుమార్ కు తన ఆశీస్సులు అందజేశారు.ప్రవీణ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్రను కలిసి యాదాద్రి లక్ష్మీనర్సింహా స్వామి ప్రసాదం అందజేశారు.వనమాలకు ఎంపీ వద్దిరాజు మిఠాయి తినిపించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్రను ప్రవీణ్ కలిసిన సందర్భంగా మున్నూరుకాపు ప్రముఖులు బండి సంజీవ్, మామిడి బాలకృష్ణ,ఎర్రం సంజీవ్ లు ఉన్నారు



## తెలంగాణ అమరవీరుడు కట్టెలమండి శ్రీనివాస్ జయంతి వేడుకలు





**కంటోన్మెంట్, నవ భూమి ప్రతినిధి, జూన్ 10:** తెలంగాణ అమరవీరుడు కట్టెలమండి కృష్ణకాంత్ 29వ జయంతి వేడుకలకు రసోల్‌పురా వార్డ్ 2 పోలీస్ లైన్‌లో ఆయన విగ్రహం వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీ ఛైర్మన్ టిఎన్ శ్రీనివాస్ విశిష్ట అతిథి మాజీ బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ గజ్జెల నగేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, టిఆర్ఎస్ రెండవ వార్డ్ ప్రా అధ్యక్షులు కుమార్ ముదిరాజ్, దేవళ్లపల్లి శ్రీనివాస్ శ్యాంరెడ్డి దేవరాజ్ పొన్నాల బాబు శ్యాం ప్రవీణ్ శివ యాదవ్ మరియు కుటుంబ సభ్యులు ధనరాజ్ హేమలత చంద్రకాంత్ రవికాంత్

## మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

**కూకట్‌పల్లి, జూన్ 10, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, బండి రమేష్ టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా, మంగళవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, బండి రమేష్ మహేష్ కుమార్ గౌడ్ను శాలువాతో సత్కరించి, ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం, మహేష్ కుమార్ గౌడ్ రమేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని, కష్టపడి పనిచేసి పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు శివ చౌదరి, రమణ పాల్గొన్నారు.





### రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ

# చిత్రపటాలకు పాలాభిషేకం

- మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్
- కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం
- మాటఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్‌గాంధీ, రేవంత్ రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లోను అన్నివర్గాలకు ప్రాధాన్యత







**పఠాన్‌చెరు – నవభూమి ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ గార్ల చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు.బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు.బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా బండి రమేష్

# నియామకంపై శేరి సతీష్ రెడ్డి హర్షం

- పాదయాత్రతో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం
- కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు
- స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బండికి శుభాకాంక్షలు

**కూకట్‌పల్లి, జూన్ 10, (నవభూమి ప్రతినిధి) :** కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) వైస్ ప్రెసిడెంట్ గా నియమించబడిన సందర్భంగా, నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బండి రమేష్ ను స్వయంగా కలుసుకుని శాలువాతో సన్మానించి, ఆయన చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ...బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ, అత్యల్ప సమయంలోనే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడం, ప్రజల పట్ల తక్కువ సమయంలోనే గొప్ప విశ్వాసాన్ని ఏర్పరచడం, మరియు పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి, తెలంగాణ పిసిసి అధిష్టానం వారు ఆయనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో అభినందనీయమైన విషయం అన్నారు. ప్రతి రోజూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమే కాదు, గతంలో నియోజకవర్గంలో పోటీ చేసిన ఇతర నాయకులు ఓటమి అనంతరం స్థానికంగా నిలదొక్కుకోలేకపోయారన్నారు. కానీ ఇక్కడ సమస్యలపై తిరుగుబాటు చేయడమే కాకుండా, బండి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవడంలో అభినందించదగినవారన్నారు. అయన చేసిన కృషిని, ప్రజలపై చూపిన ప్రేమ, మరియు పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎప్పటికప్పుడు దారి చూపారన్నారు. నియోజకవర్గంలో ఆయన స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై చేస్తున్న కృషి తో ప్రతిపక్షాలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని అన్నారు. ఇలాంటి సమయంలో, బండి రమేష్ మరింత ఉన్నతమైన పదవులను పొందాలని, ఆయన నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. బండి నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు, గొప్ప విజయాలు బండి రమేష్ కు అందాలని ఆశిస్తూ, ఆయనతో కలిసి కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫణీంద్ర కుమార్, మాజీ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, పాల్గొన్నారు.





# 51,868 విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

◆ రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలి ◆ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

◆ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 10:** రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 50,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనది ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారు, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారు అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చాం అన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇందనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు.లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయి హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుంది గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు.విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చాం దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుంది ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుంది ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం మా బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. %యాఎఆ% లో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమా నే కాకుండా పెళ్లి, విద్యాపరమైన ఆర్థిక సహాయం లోను రుణాలు అందించి చేయూతను ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు.ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చు, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జెస్ ఉండవని తెలిపారు. సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు.యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత 1990లో తాను ఒక జాతీయ బ్యాంకు కు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవి, అర్బన్ ప్రాపర్టీ లేదా నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు.విద్యార్థుల బాధలను స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది, రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామని డిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నాయి అని తెలిపారు. తాజా పథకంలో విద్య, వివాహ లోన్తో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎం డి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు.రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు. 2023 తో పోలిస్తే 2025 లో పిక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చింది గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరా లో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు.రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయి, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్కు తరలి వస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు.ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చాం, రాష్ట్రంలోని ఓనర్ లోని వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నాం 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75% టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు.ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ రాణిగంజ్ డిపోలో 207వ వారం జ్ఞానమాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూన్ 10:** ప్రతి మంగళవారం రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగింది. బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది 207 వ వారం పూలమాలము ఈ శ్రీనివాస్ గోవింద్ గారు టి విజయ్ కుమార్ శ్రామిక్ మరియు జీవన్ శ్రామిక్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును నని నిర్వహకులు సుద్దాల సురేష్ తెలిపారు .

## ప్రతి కాలనీలో సిమెంట్ రోడ్లు వేయడానికి కృషి చేస్తా

### అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 10:** అల్వాల్ డివిజన్ పరి ధిలో అవసరమైన ప్రతి కాలనీలో సిమెంట్ రోడ్లు వేయడానికి ప్రయత్నం చేస్తున్నామని కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం న్యూ ఎంఈఎస్ కాలనీ, రంగధామ నగర్లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డీఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, రామారావు, యాదగిరి, సాజిద్, తదితరులతో కలిసి పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్కు సూచించారు.

## హైకోర్టు పీపీపల్లె నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 10**: హైకోర్టు న్యాయవాది మాలమహానాడుగ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండ వరప్రసాద రావు దేశంలోనే మొట్టమొదటి హైకోర్టు పిపిగా నియామకమైన గౌరవ పల్లె నాగేశ్వరావు న్యాయవాద వృత్తి పట్ల ఎంతో నిబద్ధత అంకితభావంతో పనిచేస్తున్నారు. నాగేశ్వరావు గతంలో తెలంగాణ హైకోర్టు న్యాయవాద అసోసియేషన్ అధ్యక్షులు పనిచేశారు. లివారి చాంబర్లో భారత రాజ్యాంగ పితామహులు, భారత ప్రధాన న్యాయశాఖ మంత్రి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అద్భుతమైన చిత్రపటం కనిపించింది మేము చాలా సంతోషించాము హైకోర్టు పిపి పల్లె నాగేశ్వరావు ఆదర్శవంతులు సమాజం పట్ల ఏదో తనకు తోచిన సేవ చేయాలని తపన వారిలో ఉన్నది. వారు భవిష్యత్తులో ఇంకా ఉన్నత శ్రేణులకు ఎదగాలని కోరుకుంటూ తల్లమల్ల హసేన్

# కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు

## తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షుడిగా బండి రమేష్ నియామకం

## హర్షం వ్యక్తం చేస్తున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు







**కూకట్‌పల్లి, జూన్ 10, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర పిసిసి పార్టీలో కీలకమైన పదవుల్లో చేసిన కార్యవర్గ విస్తరణలో కూకట్పల్లి నియోజకవర్గానికి కీలక స్థానం దక్కింది. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించారు. సోమవారం, పార్టీ రాష్ట్ర ఇంచార్జి కేసి వేణుగోపాల్ నుండి ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. ఈ నియమంతో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. కూకట్పల్లి కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు రమేష్ ను ఘనంగా అభినందిస్తూ పుష్పగుచ్చాలు, బొకేలు, శాలువాలతో సత్కరించారు. పార్టీకి ఎదురైన అసమర్థత, ప్రత్యేకించి నగరంలో ఎమ్మెల్యే లేకుండా పోయిన సమయంలో, రమేష్ పార్టీకి విలువైన నాయకత్వాన్ని అందించారు. ఆయన నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గం నుండి 20 వేల ఓట్లు అధికంగా సాధించబడిన సంగతి తెలిసిందే. అయితే, రమేష్ కార్యకర్తల మధ్య సన్నిహితంగా ఉంటూ, వారితో కలిసి పనిచేసి, అన్ని సమస్యలు పరిష్కరించడంలో తన నిబద్ధతను నిరూపించారు. ఈ విధంగా ఆయన చూపిన చొరవ, నిజాయితీ, ప్రజలతో ఉన్న అనుబంధం పార్టీలో కొత్త ప్రేరణను సృష్టించింది. రాజకీయ పరిణామాలను అంచనా వేయగలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రమేష్ పార్టీ పనిలో భాగస్వామి చేసుకున్నారు. ప్రస్తుతం రమేష్ ప్రజల కోసం, కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను సంపాదించాలనే ఆకాంక్షను పార్టీ నేతలు, కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.



# ఆషాడ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

- 26 నుండి జూలై 24 వరకు ఆషాడ మాస బోనాలు
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ పొన్నం ప్రభాకర్
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 10:** ఈనెల 26 నుండి జూలై 24 వరకు నిర్వహించు ఆషాడ మాస బోనాలను రంగ రంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ పొన్నం ప్రభాకర్,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎంసిహెచ్ఆర్డి తుంగభద్ర బ్లాక్ లో ఆషాడ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ఉత్సవాలు ఈనెల 26 నుండి ప్రారంభమై జూలై 24 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. జూన్ 29న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో ఎదుర్కోలు, 13న రంగం( భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని, జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కళ్యాణం, పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం, జూలై 20న సింహ వాహిని మహంకాళి ఆలయం, మీరాలం మండి శ్రీ మహా కాళేశ్వర దేవాలయం, శాలిబండ శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, కార్వాన్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవస్థానం, కార్వాన్ సబ్జి మండి శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో ఆషాడ బోనాలను లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 28 ప్రధాన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తుందని అందులో దేవాలయాల్లో మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మిగతా 19 దేవాలయాల్లో ఈవోలు, దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఏనుగు అంబారీ ఊరేగింపు జూలై 14న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో,20 న శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం సబ్జీ మండి, జూలై 21న అక్కన్న మాదన్న దేవస్థానం అంబారీ ఏనుగు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రధాన దేవాలయాల వద్ద రోడ్లకు మరమ్మత్తులు చేపట్టవలసిందిగా, దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా, హైజానిక్ గా ఉండేలా శానిటేషన్ పనులు చేపట్టాలని, దేవాలయాల చుట్టూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. భక్తులకు సురక్షిత మంచినీరు అందించాలని, నీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ప్రధాన ఆలయాల వద్ద నేటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి అధికారులను, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, దేవాలయాల వద్ద భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐసిడిఎస్ సహకారంతో అందించాలని మంత్రులు సూచించారు.అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముందుగా దేవాలయాల్ని సందర్శించి తదుపరి ప్రణాళిక ప్రకారం సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలు ఇతర ప్రాంతాల్లో భారీ కేట్లతోపాటు , వాటర్ ప్రూఫ్ జనరేటర్లు, షామియానాలు అలాగే మ్యాట్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా గత బోనాల్లో కేటాయించిన బస్సుల కంటే అధికంగా ఆర్టీసీ బస్సులను కేటాయించటం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.బోనాల ఉత్సవాల లలో700 కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు, ప్రదర్శనలు అద్భుతంగా చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నలుబై దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే అమ్మవారి ఊరేగింపులో కళా ప్రదర్శనలు చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆషాడ బోనాలు ఢిల్లీ తో పాటు విజయవాడలో కూడా నిర్వహించనున్నట్లు అలాగే భ్రమరాంబ శ్రీశైలం దేవాలయాలను కూడా బోనాల ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి అధికారుల ఆదేశించారు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు చేపట్టాలని వచ్చే భక్తులు, ప్రజలకు వైద్య సేవలు అందాలని సూచించారు. గోల్కొండ వద్ద 6 క్యాంపులు, సిపిఆర్ ట్రైనింగ్ సెంటర్ ను అలాగే అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని మిగతా 30 దేవాలయాల పరిధిలో మెడికల్ క్యాంపు లతోపాటు అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అలాగే బోనాల ఉత్సవాలు ఉట్టిపడేలా నిర్దేశించిన ప్రాంతాలలో 12 ఎల్ఈడి లను ఏర్పాటు చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు.దేవాలయ ప్రాంతాల్లో భక్తుల తొక్కిసలాట జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని దేవాలయ ప్రాంతాల్లో నిరంతరం




నిఘా ఉంచడంతోపాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అలాగే కంట్రోల్ రూమ్ ద్వారా భక్తుల రద్దీని నిరంతరం పరిశీలించాలని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను పై సత్వరమే స్పందించాలని పోలీస్ అధికారులను మంత్రులు ఆదేశించారు.పండుగలకు ముందు అన్ని చెక్స్ క్లియర్ దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ %ఆ% ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలని, అధికారులు ఉద్యోగం లాగ కాకుండా సేవ చేస్తున్నామనే దృక్పథంతో పని చేయాలని మంత్రులు సూచించారు.ప్రజల భాగస్వామ్యంతో దేవాలయ నిర్వాహకులతో ఆషాడ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.అనంతరం దేవాలయాల కమిటీలతో మంత్రులు సమావేశం నిర్వహించారు.శాంతి, భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని, అధికారులు ఎక్కడా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో జరిగిన ఈ ఆషాడమాస బోనాల రివ్యూ మీటింగ్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీల చైర్మన్లు, సభ్యులతోనూ సమావేశం కొనసాగింది.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , డీజీపీ జితేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, సిపి సివి ఆనంద్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, పోలీస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, అడిషనల్ డీజీ ఎం ఎం భగవత్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, టీఎస్ఎస్ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి ఎస్ జగన్ వివిధ శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగులకు రెండు డిఏలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 10:** ఉద్యోగులకు రెండు డిఏలు .. ఒక వెంటనే అమలు చేస్తాం, మరో డీఎ ను 6 నెలల తర్వాత అమలు చేస్తాం హెల్త్ కార్డులు ప్రతినెల ఉద్యోగులు 500 చొప్పున జమ చేస్తారు అంతే మొత్తాన్ని ప్రభుత్వం జమ చేస్తుంది. చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్టులో అధికారులు సభ్యులుగా ఉంటారు ఉద్యోగుల పెండింగ్ బిల్స్ ప్రతినెల 700 కోట్లకు తగ్గకుండా చెల్లించాలి అని నిర్ణయం సెక్రటేరియట్లో 12.5% కోట ఉండాలన్న ఉద్యోగ సంఘాల డిమాండ్ కు ఆమోదం మెడికల్ ఇన్ వాలిడేషన్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖం రిటైర్ అయిన ఉద్యోగుల సేవలు తిరిగి వినియోగించుకోవద్దని నిర్ణయం గ్రామపంచాయతీలో పనిచేసే ఉద్యోగులకు పంచాయతీని అనుసరించి గ్రేడింగ్ ఉద్యోగుల ప్రమోషన్స్ కు సంబంధించి డి పి సి ఏర్పాటు ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన ఉద్యోగులు అధికారులను వెనక్కి పంపాలని నిర్ణయం నర్సింగ్ డైరెక్టర్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకారం అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలకు పెంపు అధికారులు వినియోగించే అద్దె వాహనాల పెండింగ్ బిల్లుల క్లియర్ తో పాటు వాహనాల హద్దులు పెంచాలని నిర్ణయం జీవో 317 ఎగ్జామిన్ చేస్తాం ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ వేశారు. క్యాబినెట్ సబ్ కమిటీని



నా అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఉద్యోగులను మా కుటుంబ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చడంలో ఉద్యోగుల పాత్ర కీలకమైనది. వారి సంక్షేమానికి సంబంధించి ఈరోజు క్యాబినెట్లో లోతుగా చర్చించాం. అధికారులు నివేదించిన అంశాలు, క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఉద్యోగ సంఘాలు పెట్టిన డిమాండ్లను ఈరోజు క్యాబినెట్లో సబ్ కమిటీ చైర్మన్గా వివరించాను. ఉద్యోగుల డిమాండ్లను క్యాబినెట్ సహచరులు పెద్ద మనసుతో అర్థం చేసుకొని ఆమోదం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ సహచరులందరికీ ఉద్యోగుల సబ్ కమిటీ చైర్మన్ గా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# శాంతి భద్రతలకు సహకరించాలి

## జిన్నారం సీఐ నయీముద్దీన్

**పఠాన్‌చెరు – నవభూమి ప్రతినిధి** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వివిధ మతాలకు చెందిన పవిత్ర స్థలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ నయీముద్దీన్ సూచించారు. మంగళవారం జిన్నారం పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. స్థానికంగా ఉండే గుడులు మసీదులు చర్చిలలో సీసీ కెమెరాలను నెలరోజుల నిడివి సామర్థ్యంతో కూడిన డివిఆర్లు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆచార సాంప్రదాయాలకు ప్రతి ఒక్కరు గౌరవించే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. అప్పుడే ఎలాంటి విఘాతం కలగకుండా శాంతి భద్రతలు నెలకొంటాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు బాధ్యత ఆయా ఇన్చార్జిల బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఆధునిక సాంకేతికతో నేరాలను నివారించే అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి పౌరులు పోలీసులకు సహకరించాలని తెలిపారు. సోషల్ మీడియాపై నిఘా ఉంటుందన్నారు. అభ్యంతరకరమైన పోస్టుల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఒకవేళ ప్రజాశాంతికి భంగం కలిగిస్తే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టానికి అందరూ సమానమేనని సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నాగలక్ష్మి పోలీస్ సిబ్బంది, హిందూ ముస్లిం సంఘాల ప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# టాలీవుడ్‌కు సింగిల్ విండో అనుమతులు

- సినిమా రంగ సమగ్ర అభివృద్ధి సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- 14న గద్దర్ సినిమా అవార్డులు అంగరంగ వైభవంగా నిర్వహించాలి
- డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయండి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 10:** సినిమా సిటీకి హైదరాబాద్ నగరాన్ని రాజధానిగా మార్చేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ డి పి ఆర్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రుల సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క సమాచార శాఖ కమిషనర్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మంత్రులు, సబ్ కమిటీ సభ్యులైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. హైదరాబాదును సినిమా సిటీగా అభివృద్ధి చేసి, దేశ, విదేశాల నుంచి సినిమా రంగ ప్రముఖులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో సినిమా షూటింగ్ చేయాలంటే పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ వంటి వివిధ శాఖల నుంచి విడివిడిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది, ఫలితంగా సినీ పరిశ్రమ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు, ఈ సమస్యను పరిష్కరించాలని పెట్టాలని సబ్ కమిటీ నిర్ణయించింది. వివిధ శాఖల నుంచి ఇవ్వాల్సిన అనుమతులను ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఒక అధికారిని నియమించి వారి ద్వారా అన్ని శాఖల నుంచి అనుమతులు త్వరితగతన ఇప్పించేలా సింగిల్ విండో పద్ధతిని ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో షూటింగులు జరగడం మూలంగా పర్యాటక రంగం అభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. సినిమా థియేటర్లలో క్యాంటీన్ల ద్వారా విక్రయిస్తున్న తినుబండారాలు ఇతర వస్తువులు అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారు సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ కు గతంలో రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలు



మంజూరు చేసింది, ప్రస్తుతం ఆ భూమి పరిస్థితి వాటి వివరాలను వచ్చే సమావేశం నాటికి తీసుకురావాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించారు. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ పై ఏర్పాటుచేసిన ఆర్ సి ఎస్ కమిటీనీ వచ్చే సమావేశానికి పిలిపించాలని సూచించారు. ఈనెల 14న ఏర్పాటు చేస్తున్న తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ ఫంక్షన్‌ను నభూతో.. న భవిష్యత్తు అన్నట్టుగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ రంగ ప్రముఖుల అందరిని ఆహ్వానించాలని, తెలుగు సినిమాతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సినీ నటులను గుర్తించి ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. సమావేశంలో ఎఫ్ డి సిచైర్మన్ దిల్ రాజు, హోం శాఖ స్పెషల్ సిఎస్ రవి గుప్తా, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఎఫ్డిసి డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.98 కోట్లతో నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ –నవభూమి:** ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్ మల్లిఖార్జున నగర్ కాలనీలకు ముంపు నుంచి విముక్తి లభించేలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రెండు కాలనీలకు ముంపు, ప్రమాదాల సమస్యల పరిష్కారానికి రూ.1.98 కోట్లతో నాలాకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా చెప్పారు.మంగళవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మున్సిపల్ అధికారులతో కలిసి ఉప్పల్ లోని శేషసాయి నగర్ మల్లిఖార్జున నగర్ లలో విస్తృతంగా పర్యటించారు.కాలనీలలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరలోనే శేష సాయి నగర్ లో సీసీ రోడ్లు నిర్మాణం పనులను సైతం ప్రారంభం కానున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈఈ హరి లాల్,డిఈ వెనాల్ గౌడ్,మోదుగు మోహన్ రెడ్డి,నర్సయ్య,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి,గజుల్ల వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,శివ శంకర్,రాకేష్ నాయక్,విప్లవ్ రెడ్డి,అచ్చన శ్రీనివాస్,పవన్ కుమార్,సందీప్ కుమార్,కె వెంకటేశ్వర్లు,బాల్ రెడ్డి,సోమ్ రెడ్డి,జగన్ రెడ్డి,జాల శ్రీనివాస్,సంపత్ రావు,బాసి రెడ్డి,రంగారెడ్డి,నాగేష్, గాలయ్య,ఓబుల్ రెడ్డి,కొండల్ రెడ్డి,సంతోష్,నారాయణ రెడ్డి, బ్రహ్మానందం,అశోక్,గోపి నాయక్,శ్రీనివాస్ దీపక్త,దితరులు పాల్గొన్నారు,

# మల్కాజిగిరి అమ్మవారి ఆలయాలపై వివక్ష వద్దు

- బోనాల కోసం కోటి అరవై లక్షలు కేటాయించండి
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్

**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అమ్మవారి ఆలయాలపై ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆషాడ మాసం బోనాల సందర్భంగా సంబంధిత దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, హైదరాబాద్ నగర ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో మంగళవారం హైదరాబాద్ లో జరిగిన బోనాల ఉత్సవాల పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు మల్కాజిగిరి లోని అమ్మవారి ఆలయాలపై జరుగుతున్న ప్రభుత్వ వివక్షతను ఎత్తిచూపారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర తర్వాత అంతటి ప్రతిష్ట తను సంతరించుకున్న మల్కాజిగిరి ప్రాంతంలో బోనాల ఉత్సవాల కోసం అమ్మవారి ఆలయాలకు ఇస్తున్న నిధులు ఏమాత్రం చాలడం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గానికి కేవలం 61 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నియోజకవర్గం లో అనేక దేవాలయాలు ఉన్నాయని దాదాపు 5 లక్షల మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. మల్కాజిగిరి శ్రీ ఉజ్జయిని మహంకాళి, సఫిల్ గూడ కట్టమైసమ్మ దేవాలయం, నేరేడ్మెట్ లోని మూడు గుళ్ల దేవస్థానం, యాప్రాల్ , బోయినపల్లి తదితర తదితర అమ్మవారి దేవాలయాలతో పాటు ఇంక అనేక దేవాలయాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిధుల కేటాయింపులో వివక్షత చూపిస్తోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా మల్కాజిగిరి అమ్మవారి ఆలయాలపై ప్రభుత్వం చొరవ చూపించి కోటి 60 లక్షల రూపాయలను కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.



# నూతనంగా నిర్మించిన గోశాలను ప్రారంభించిన వడ్డేపల్లి నాగేశ్వరరావు





**కూకట్‌పల్లి, జూన్ 10, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా నిర్మించిన గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోవు మన సంప్రదాయానికి, ఆధ్యాత్మికతకు, వ్యవసాయానికి ప్రాణాధారం. ఇటువంటి గోశాలలు సమాజానికి పెద్ద వరంగా నిలుస్తాయన్నారు. పౌరులందరూ గోవును సంరక్షించే దిశగా ముందుకు రావాలని,.గోశాలలు మన పాఠశాలలవలె, మానవతా విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. గోవు సంరక్షణ మన ధర్మం, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో కూడా జరుగాలని వారు తెలియజేశారు. గోపూజ, గోవుల అర్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి, గోశాల నిర్వాహకులను రాజేశ్వరరావు అభినందించి గోవులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వాటిని సంరక్షించాలన్నారు.

## ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - జూన్ 10:(నవభూమి ప్రతినిధి)** శ్రీరామ్ నగర్ ఏ వాస్తవ్యులు మల్లేష్ వివేకానంద నగర్ చెందిన నాగమణి ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న జగద్గిరిగుట్ట సీఐ నరసింహ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో చందు గౌడ్ పత్తి శ్రీను మురళీకృష్ణ భరత్ కుమార్ , తిరుపతి యాదవ్ లక్ష్మణ్ గౌడ్, దూలప్ప మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## నేడు తెలంగాణ జన సమితి ప్లీనరీ



**ఉప్పల్ -నవ భూమి :** తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సభను ఈనెల 11వ తేదీన బుధవారం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు,గోషామహల్ నియోజకవర్గంలో జరిగే ఈ ప్లీనరీ సభకు తెలంగాణ జన సమితి కార్యకర్తలు, నాయకులు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరు కానున్నారని ఆయన వెల్లడించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పిఎల్ విశ్వశివరావు,సయ్యద్ బద్రుద్దీన్ అతిథులుగా హాజరు కానున్నారని ఆయన తెలిపారు. సభలో తెలంగాణ కళాకారుల ఆట..పాట కార్యక్రమాలు ఉంటాయని నరసయ్య వెల్లడించారు. ఈ ప్లీనరీ సభకు తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు తెలంగాణ వాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 17న ఛలో ఇందిరాపార్క్ ధర్నాని జయప్రదం చేయండి

◆ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నా కరపత్రం ఆవిష్కరణ



**ఉప్పల్ -నవభూమి:** మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు సౌడారం సుభద్రమ్మ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఉప్పల్, చిల్కానగర్ పార్కులో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూ, రజక వృత్తిదారుల సమస్యలపై జూన్ 17న జరిగే ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు రజకులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉచిత విద్యుత్ పథకం బిల్లులు వేలల్లో పేరుకుపోయాయని ఈ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచిన బిల్లు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కరెంటోల్లా బెదిరింపులకు రజకులు ఇబ్బందులకు గురవుతున్నారని వీటన్నిటిని ఎదుర్కోవాలంటే ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో ప్రతి రజకుడు భాగస్వామ్యం కావాలని రజకుల హక్కుల కోసం సాధన కోసం తమ వంతు కృషిగా ముందడుగు వేయాలని ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అలాగే రజకులకు దోబీ ఘాట్ స్థలాలు కమ్యూనిటీ హాల్ కేటాయించాలి. రజకులకు 50 సంవత్సరాలు వయసు వచ్చేసరికి నిలబడి ఇస్త్రీ చేయటం వల్ల కాళ్లు చచ్చుబడి పోలియో వచ్చే బట్టలు వీపు మీద మోసుకొని రావటం వల్ల నడుముడు వంగిపోతున్న అనారోగ్య సమస్యలు రావడం జరుగుతుంది.కావున ప్రభుత్వం స్పందించి చేనేత,గీత సోదరులకు ఇస్తున్నట్లు పెన్షన్ 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని రజక మహిళలపై అత్యాచారాలు అలాగే వీడీసీ లచే గ్రామ బహిష్కరణలు జరుగుతున్నందున రజకులకు రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు,అంబే చక్రపాణి, ఉపాధ్యక్షురాలు,ఆర్ వరలక్ష్మి, జిల్లా కోశాధికారి,సట్టు రవి, జిల్లా సహాయ కార్యదర్శి, పెద్దాపురం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు మామిడాల ఉమా,కొల్లూరి శ్యామ్, సారయ్య,ఎం,శంకరయ్య ఏ, లింగం పి,రవి,ఐరన్,శివ, శశికళ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం ఊరేగింపు కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు





**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూన్ 10::** జూలై మొదటి వారంలో జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం పవిత్ర మాసం ఏర్పాట్లపై మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్లు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.అటవీ శాఖ అధికారులు మొహర్రం రోజున ఏనుగు ఊరేగింపు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు త్రాగు నీరు అందించాలని, జి.హెచ్.యంసి అధికారులు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ-కా-ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్ ఎమ్మెల్యేలు, మీర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, అమీర్ అలీ ఖాన్, బల్మూరి వెంకట్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి, వక్ఫ్ బోర్డు సీఈఓతదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంబించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కె,ఎల్ రెడ్డి నగర్,హెచ్,సి,ఎల్ నగర్ కాలనీల్లో 64 లక్షల రూపాయలతో జరిగిన సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంబించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,ఈకార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఈశ్వర్, శ్రావణ్ కుమార్, రాజు,శ్రీనివాస్, మల్లయ్య, చెల్లయ్య, నర్సింగ్, కార్తిక్, రాజేష్ మరియు స్థానిక నాయకులు కుంటి కృష్ణ, చిగుళ్ల శ్రీనివాస్,తండా వాసుగౌడ్,తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్,అల్లాడి కృష్ణ యాదవ్, రఘు,శ్రీనివాస్,శంకర్, నర్సింగ్,మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**కూకట్‌పల్లి, జూన్ 10, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియమితులైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, అలాగే కె.పి.హెచ్.బి డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి లు బండి రమేష్ ను అభినందించారు. ఈ మేరకు వారు బండి నివాసంలో కలసి, శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న బండి రమేష్‌కు ఈ పదవి రావడం హర్షకారణమని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతులకు ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లు - పట్టింపు లేని విద్యుత్ అధికారులు

**కుత్బుల్లాపూర్ - జూన్ 10:(నవభూమి ప్రతినిధి)** వరి కోయక ముందు గత 20 రోజుల క్రితం తలారి వాళ్ల బావి దగ్గర విద్యుత్ అధికారి ఏఈ రైతు రవీందర్ ఫోన్ చేసి మాట్లాడితే ఆఫీస్ కు వచ్చి చెప్పమన్నాడట నాలుగు రోజుల తరువాత రైతు బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి తోకలిసి ఏఈ తో మాట్లాడితే రెండు రోజుల్లో చేయిస్తా అన్నాడు . ఇంతవరకు ముట్టుకున్నది లేదు 10 రోజుల క్రితం లైన్ మెన్ కు చెప్తే ఏఈ తో మాట్లాడమన్నాడు వారం క్రితం ఫోర్ మెన్ తో మాట్లాడితే చేయిస్తా ఈరోజురేపట్లోఅయిపోతుంది అన్నాడు అసలు పని ముట్టింది లేదు బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముప్పై ఏండ్ల క్రితం వేసి విద్యుత్ లైన్లు స్తంబాలు వంగినవి విరిగినవి పొలాల్లో విద్యుత్ అధికారులు పర్యవేక్షణ చేసి సమస్య కు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు నేనే రైతులను వెంటబెట్టుకొని పది రోజుల నుండి ఆఫీస్ కు మూడు సార్లు వెళితే ఏఈ అందుబాటులో లేడు ఫోన్ చేసిన లేపడు ఇంత నిర్లక్ష్యంగా విద్యుత్ అధికారుల పనితీరు ఇండ్లలో బిల్లు మాత్రం ఒక నెల తప్పి రెండో నెల వస్తే వెంటనే ఫోన్ లు లేకుంటే ఇంటికి వచ్చి వసూలు చేస్తున్నారు కానీ రైతుల పొలం పొలంలో ట్రాన్స్ ఫార్మర్, దానికి కంచె గాని, లూస్ పోల్స్ గాని లూస్ వైరింగ్ గాని, పట్టించుకునే దిక్కు లేదు ప్రస్తుతం రైతులు పొలం వరి నారు పోసే సీజన్ పొలం లోకి పోవాలంటే భయ బ్రాంతులకు గురవుతున్న రైతులు గతంలో ట్రాన్స్ ఫార్మర్ కు చుట్టూ కంచె లేక మల్లేష్ యాదవ్ పాడి బర్రె లు కూడా చనిపోవడం జరిగింది దాని కూడా పరిహారం రాలేదు వెంటనే స్పందించి విద్యుత్ అధికారులు స్పందించి పై సమస్య పరిష్కరించాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్న లేకుంటే త్వరలో రైతులతో కలిసివిద్యుత్కర్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు





### మంత్రి వివేక్ వెంకటస్వామికి

## హైదరాబాదులో ఘనస్వాగతం

- కాకా కుటుంబం అంటే ప్రజాసేవకు మారుపేరు
- కాకా వెంకటస్వామి స్ఫూర్తితో పని చేస్తా!
- మంత్రిగా ఏ శాఖ ఇచ్చినా సమర్ధంగా నిర్వహిస్తా








**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, జూన్ 10:** రాష్ట్ర మంత్రిగా ఎంపికైన గడ్డం వివేక వెంకట స్వామికి ఢిల్లీ నుండి హైదరాబాదుకు వచ్చిన సందర్భంగా శంషాబాద్ ఎయిర్పోర్ లో ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం ఢిల్లీలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణతో కలిసి తనను మంత్రి మండలి తీసుకున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ తండ్రి కాకా గడ్డం వెంకట్ స్వామి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయడానికి తన వంతు కృషి చేస్తానని అని చెప్పారు. వెంకటస్వామి సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉండి ఎన్నో సంస్కాలను తీసుకొచ్చారని వివేక్ వెంకటస్వామి గుర్తు చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా కూడా సమర్థవంతంగా పనిచేయడానికి కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటికే ప్రజాసేవలో ఉన్నామని కాకా వెంకటస్వామి, సింగరేణికి రుణమాఫీ చేయించి సింగరేణి సంస్థను, 1,20,000 కార్మికుల జీవితాలను కాపాడారు. అన్నపూర్ణ క్యాంటీన్ పెట్టి పేదల ఆకలి తీర్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయడానికి కృషి చేశారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో పెన్షన్ సౌకర్యం కూడా రంగస్వామి గారు కార్మిక నాయకుడుగా ఉన్నప్పుడే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు ఆయన అడుగుజాడల్లో ప్రజల పక్షా నిలిచి పనిచేస్తానని చెప్పారు .

### మారుతున్న కాలనీకి అనుగుణంగా

## శిక్షణ తరగతులు దోహదం

### మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





**మేడ్చల్ - జూన్ 10:నవభూమి** మారుతున్న కాలానికి సాంకేతికతకు అనుగుణంగా తమని తాము అప్డేట్ చేసుకుంటూ తమ వృత్తిలో రాణించేందుకపాత్రికేయులకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నాంపల్లి లోని మీడియా అకాడమీలో నిర్వహిస్తున్న మేడ్చల్ మల్కాజ్గిరిజిల్లాపాత్రికేయులు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు లతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని నిజాయితీ పారదర్శకతతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు విధులు నిర్వహించాలని అన్నారు. నూతనటెక్నాలజీనివినియోగించుకుని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని అన్నారు. పత్రికా రంగంలో వచ్చిన నూతన చట్టాలపై చైర్మన్ పాత్రికేయులకు అవగాహన కల్పించారు .మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని సమాజం పట్ల తమ వంతు బాధ్యతను పాత్రికేయులు నిర్వర్తించాలని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అభివృద్ధి పురోగతిపై అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రస్తుతము 70% జిహెచ్ఎంసి పరిధిలోకి మారడం జరిగిందని అన్నారు జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు ధాన్యం కొనుగోలు మూడు నెలలకు సరిపడా సన్నబియ్యం సన్న బియ్యం పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలు కొనసాగుతున్నాయని పథకాల పురోగతిపై వివరణ ఇచ్చారు అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులకు చైర్మన్ సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ తరగతులకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శిక్షణ తరగతులను బోధించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా లోని సీనియర్ జర్నలిస్ట్లు పాల్గొన్నారు.



# సిబ్బంది పనితీరుపై కమిషనర్ నర్సింహా ఆగ్రహం



**కుత్బుల్లాపూర్ – జూన్ 10:(నవభూమి ప్రతినిధి)** ఎస్సార్ నాయక్ నగర్ లో పలు సమస్యలపై కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు ఈరోజు ఉదయం డిప్యూటీ కమిషనర్ నరసింహన్ వారి సిబ్బంది కాలనీకి విచ్చేసి సమస్యల పట్ల స్పందించి వారి సిబ్బందిపై సీరియస్ అయి పనితీరు మార్చుకోవాలని వారిని హెచ్చరించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఆర్ నాయక్ నగర్ విచ్చేసిన డిప్యూటీ కమిషనర్ నరసింహన్ వారి సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ,ఆలూరి వెంకట శేషాచారి, పి వీ భాస్కర్ రెడ్డి ,హరిబాబు యాదవ్,పూర్ణ చందర్ గుప్త,శ్యామ్,కూరపాటి ప్రభాకర్ పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు

# రావుల శేషగిరిని కలిసిన శెట్టి బలిజ సంఘం సభ్యులు



**కుత్బుల్లాపూర్ – జూన్ 10:(నవభూమి ప్రతినిధి)** శెట్టిబలిజ సంఘం సభ్యులు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన ఏసుబాబు , గుబ్బల మనేశ్వరరావు , దొమ్మేటి శీను బాబు , విత్తనాల రామకృష్ణ , కుడుపూడి భాస్కర్ , శీను, రామకృష్ణ , భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు

# హిందు- ముస్లిం స్మశానం వాటిక సమస్యను పరిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ – జూన్ 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్దకు వచ్చిన లెనిన్ నగర్ భూదేవిహిల్స్ ప్రజలతో కలిసి హిందూ, ముస్లిం మతాల మధ్య నెలకొన్న స్మశానవాటిక సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు..అనంతరం నియోజకవర్గం ప్రజలనుండివచ్చినఆహ్వానలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ. లెనిన్ నగర్,భూదేవిహిల్స్ ప్రజలు మతాల మధ్య విబేధాలు పెట్టుకోకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు.. ఉన్నత అధికారులతో మాట్లాడి, అతి త్వరలో మీ అందరి సమస్యనుపరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కుల, మత సామరస్యాలకు ప్రతీక మన కాంగ్రెస్ పార్టీఅనిగుర్తుచేశారు..ఈకార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,మహిళ సంఘాలు,కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇండ్లు : భానుచందర్



**మేడ్చల్ – జూన్ 10:(నవభూమి ప్రతినిధి)** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా మంజూరు చేయడం జరుగుతుందని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ అన్నారు.ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో గల అర్హులైన పేద ప్రజలందరికీబు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అలాగే మున్సిపల్ అధికారులు కలిసి అర్హులైన పేదలను గుర్తించి తప్పకుండా వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వచ్చే ఐదు లక్షల రూపాయలు తప్పకుండా మంజూరు చేసే విధంగా కృషి చేస్తారని ఆయన వివరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని పేద కళలను సహకారం చేసే విధంగా సిఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని కూడా ఆయన తెలిపారు, ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమానికి కూడా ఆయన ధీమా వ్యక్తం చేశారు, గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి భూములను ఇండ్లను పంపిణీ చేసిన ఘనత కూడా ఇందిరాగాంధీకే సాధ్యమని ఆయన అన్నారు, కానీ గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఏ పేదవాడు కూడా సంతోషంగా లేరని కుండ భానుచందర్ అన్నారు, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని కూడా భానుచందర్ పేర్కొన్నారు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహచర మంత్రుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కూడా ఆయన వివరించారు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట వేస్తూ నాలుగు మంత్రి పదవులు ఇవ్వడం కూడా చాలాసంతోషకరమని ఆయన ఆనందము వ్యక్తం చేశారు, కేసీఆర్ ప్రభుత్వంలో దళితులకు ఎన్నో అవమానాలు జరిగితే, కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు పదవులు కట్టబెట్టి దళితుల ఆత్మగౌరానికి పెద్దపీట వేసినందుకు సిఎం ఎనుముల రేవంత్ రెడ్డికి సహచర మంత్రులు ధన్యవాదాలు తెలిపిన భానుచందర్ తదితరులు.

# యోగ టీచర్ల సంఘటిత శక్తితోనే విజయం

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూన్ 10:** లాల్ బహుదూర్ స్టేడియంలో ఈనెల 20వ తారీఖున జరిగేటువంటి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ మరియు మరికొన్ని ఆధ్యాత్మిక సంస్థలు జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ సభ్యులందరూ అమీర్పేటలో ఉన్నటువంటి బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రతిరోజు సమావేశమై ముందస్తు నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కావలసిన సన్నాహాలు చేస్తూ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఒక్కొక్క విభాగానికి కొందరిని తీసుకొని ఆయా విభాగానికి సంబంధించిన బాధ్యతలు వారికి అప్పగించడం సమర్థవంతంగా విజయవంతంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని అహర్నిశలు ప్రయత్నిస్తూ ఉన్నారు. వివిధ జిల్లాల నుంచి తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పాల్గొంటున్నారు. ప్రత్యేకంగా మహిళా విభాగం వారు క్రియాశీలక పాత్రను పోషించనున్నారు. తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ జనరల్ సెక్రెటరీ సత్య రెడ్డి మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ రోజు జరిగే మీటింగ్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పతంజలి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నందనం కృపాకర్, ఇండియన్ యోగ ఫెడరేషన్ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ పురోహిత్, తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ రవికుమార్, తెలంగాణ యోగ టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ విశ్వ వైస్ ప్రెసిడెంట్ అనంతలక్ష్మి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతం, నవీన్, ప్రమీల,






తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ క్రియాశీలక బృందం మహాదేవి ,శ్రీనివాస్ , నవజీవన్ వి. రామారావు, విజయ, శంకర్, సూర్యప్రకాష్, శ్రీలత, వినోద్, అనిల్, రాజ్ కుమార్ సునీత, నర్సింగరావు, అంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 2030 నాటి భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తూ

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ముందడుగు

**హైదరాబాద్, జూన్ 10,:** విశ్వవ్యాప్తంగా వేగంగా మారుతున్న సాంకేతికత మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేపథ్యంలో, విద్యార్థులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఒక క్రాంతికారి నిర్ణయం తీసుకుంది. 2030 నైపుణ్య ప్రాతిపదిక **(Skills for 2030 Framework)** ను స్వీకరించి, విద్యా విధానాన్ని మానవ మూల్యాలు, సాంకేతిక పరిజ్ఞానం నాయకత్వ నైపుణ్యాలతో సమన్వయం చేస్తోంది.ఈ వినూత్న దిశలో ప్రధాన మార్గదర్శకుడిగా ఉన్నారు జాతీయ సలహాదారు, పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి గౌరవ సభ్యుడు, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి.ప్రపంచ ఆర్థిక వేదిక **(World Economic Forum)** 2025 జాబ్స్ రిపోర్ట్ ఆధారంగా, ఈ క్రింది ముఖ్య నైపుణ్యాలను విద్యార్థుల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా స్కూల్ పని చేస్తోంది:) విశ్లేషణాత్మక ఆలోచన – స్పష్టమైన, సమాచారం ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం తెగువ మరియు త్వరిత అనుకూలత – మార్పుకు సరిపోయేలా తక్షణ ప్రతిస్పందన సృజనాత్మక ఆలోచన – వినూత్న, మానవ కేంద్రిత పరిష్కారాలు వ్యవస్థాత్మక ఆలోచన – నిర్ణయాల ప్రభావాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవడం భావోద్వేగబద్ధ బుద్ధిమత్తా – ఇతరులను అర్థం చేసుకుని, హృదయపూర్వకంగా నేతృత్వం వహించడం జీవితాంతర విద్య – ఎప్పటికప్పుడు నేర్చుకునే ధోరణి నాయకత్వం – ప్రేరణ కలిగించి మార్గనిర్దేశనం చేయడం ఆత్మప్రేరణ – స్వీయ శక్తిని గుర్తించి, దానిని ఉపయోగించుకోవడం సాంకేతిక పరిజ్ఞానం – డిజిటల్ టూల్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించడం నైపుణ్య నిర్వహణ – సహచరుల అభివృద్ధి బలపరిచే సామర్థ్యం × మరియు డేటా పరిజ్ఞానం – చురుకైన నిర్ణయాలు తీసుకోవడంలో బిగ్ డేటా వినియోగం డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ:"విద్య అనేది ఇప్పుడు కేవలం జ్ఞాపకశక్తి ఆధారంగా ఉండకూడదు. మానసిక ధృఢత, ఆచరణాత్మక మేధస్సు, సామాజిక బాధ్యతలతో కూడిన విద్యే భవిష్యత్తుకు మేలుగా మారుతుంది. విద్యార్థులు ఉద్యోగార్థులు కాకుండా, పరిష్కారదారులు, ఆవిష్కర్తలు నైతిక నాయకులు కావాలి. ఇవన్నీ ఒక ఎంపిక కాదు ు ఇవి అత్యవసరం."ఈ అభ్యాసం ద్వారా విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో మార్పుకు నాయకత్వం వహించగల, సంక్లిష్టతను ఎదుర్కొనగల, ప్రేమతో నడిచే నాయకులు గా ఎదుగుతారు.లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యలో అగ్రగామిగా నిలుస్తూ, పర్యావరణ అవగాహన, నైతిక విలువలు మరియు ఆధునిక నైపుణ్యాలను సమగ్రంగా బోధిస్తూ గ్లోబల్ పౌరులను తయారు చేయడమే తమ లక్ష్యంగా కొనసాగుతుందని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

